క్లుప్తంగా

జలసౌధ సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిరూరల్: హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని జలసౌధలో శుక్రవారం జరిగిన సమావే శంలో నీటిపారుదల మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డితో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు పాల్గొన్నారు.

ఇంజనీర్లకు సన్మానం



సన్మానిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో బదిలీపై వెళ్తున్న ఇంజనీర్లతోపాటు కొత్తగా వచ్చిన ఇంజనీర్లను శుక్రవారం సాయంత్రం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తన ఛాంబర్‌లో సివిల్ కాంట్రాక్టర్లతో కలిసి సన్మానించారు. బదిలీ అయిన వారితో పాటు ఎస్‌ఈగా బాధ్య తలు స్వీకరించిన శివానంద్, ఈఈగా బాధ్యత లు చేపట్టిన రామన్‌ను సన్మానించారు.

విద్యార్థులకు స్టీల్‌గ్లాసుల పంపిణీ

పాలకుర్తి: బసంత్‌నగర్‌లోని జెడ్పీ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు శుక్రవారం పాఠశాల పూర్వ విద్యార్థులు స్టీల్‌గ్లాసులు పంపిణీ చేశారు. ఇటీ వల పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్న 2002–03బ్యాచ్ విద్యార్థులు 200 మంది విద్యార్థులకు రాగిజావ తాగేం దుకు స్టీలుగ్లాసులు అందజేశారు. పూర్వ విద్యా ర్థులు కాదాసు సంపత్, బోయిని సతీశ్, స్వామి, సురేందర్, మారుతి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

పాలకుర్తి: రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటిం చాలని బసంత్‌నగర్ ఎస్సై స్వామి అన్నారు. మండలంలోని కుక్కలగూడూర్, కొత్తపల్లి గ్రామాల్లో శుక్రవారం స్థానికులకు హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. వాహనానికి సంబంధించిన అన్నిపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌గౌడ్, కానిస్టేబుల్ సురేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

సుల్తానాబాద్: దోమల నివారణకు మురికి కాలువల్లో మున్సిపల్ సిబ్బంది ఆయిల్ బాల్స్ వేస్తున్నారని చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్ తెలిపారు. శుక్రవారం పలు వార్డుల్లోని మురికి నీటి నిల్వ ల్లో ఆయిల్‌బాల్స్ వేయడంతో పాటు పిచ్చిమొ క్కలను ట్రాక్టర్ ద్వారా చదును చేశారు. మేనే జర్ అలీమొద్దీన్, సిబ్బంది ఉన్నారు.

ఓసీపీ బ్లాస్టింగ్‌తో కూలిన ఇల్లు



గోదావరిఖని: ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలకు తోడు ఓసీపీ బ్లాస్టింగ్‌తో స్థానిక విఠ ల్‌నగర్‌కు చెందిన శనిగరం ఎల్లమ్మ ఇల్లు ముం దుగోడ శుక్రవారం కూలింది. సింగరేణి యాజమాన్యం స్పందించి వెంటనే కుటుం బానికి పరిహారం లేదా ఇల్లు నిర్మించి ఇవ్వా లని దళిత హక్కుల పోరాట సమితి నాయ కుడు మద్దెల దినేశ్ కోరారు.

విద్యార్థులకు స్కూల్‌బ్యాగుల పంపిణీ



బ్యాగులు అందజేస్తున్న దాతలు

మంథని: మంథనిలోని బాలుర ఉన్నత పాఠ శాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందిం చారు. స్థానిక మాజీ వార్డు సభ్యుడు వినోద్‌కు మార్(లడ్డు) తాత చగన్ లాల్ జ్ఞాపకార్థం శ్రీరామ మెడికల్ షాపు నిర్వాహకులు గోవిం ద్, కై లాష్ విద్యార్థులకు బ్యాగులు అందజే శారు.

చెరువులు నిండె.. రైతు మురిసె



సుల్తానాబాద్ రూరల్/సుల్తానాబాద్/ఎలిగేడు: నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సుల్తానాబాద్, ఎలిగేడు మండలాల్లోని చెరువులు, కుంటలు జలకళ సంత రించుకున్నాయి. నీరుకుల్లలోని చెక్‌డ్యాం వరద నీటితో దూకుతోం ది. చెరువుకింద పొలాలు సాగు చేసుకునే రైతులు సంతోషంగా ఉన్నారు.

క్వార్టర్ల తొలగింపు ప్రతిపాదన విరమించుకోవాలి



కేటీఆర్‌కు మ్యాప్ చూపిస్తున్న తోట వేణు

గోదావరిఖని: సింగరేణి క్వార్టర్ల తొలగింపు ప్రతిపా దన విరమించుకొనేలా అసెంబ్లీలో ప్రస్తావించాలని నాయకులు తోట వేణు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రసిడెం ట్ కేటీఆర్‌ను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శ నలో భాగంగా ఎన్టీపీసీ జ్యోతిభవన్‌కు వచ్చిన కేటీ ఆర్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. లక్ష్మీనగర్‌లో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగం గా తాము ఉంటున్న క్వార్టర్లను తొలగించేందుకు యాజమాన్యం నిర్ణయించిందని వివరించారు. ఈ విషయంలో జోక్యం చేసుకుని న్యాయం చేసేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా జ్యోతిభ వన్ ఎదుట ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు కౌశిక్ హరి, బాధితులు ఉన్నారు.

పెద్దపల్లి అభివృద్ధికి నిధులేవీ



నిరసన తెలుపుతున్న నాయకులు

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జె ట్‌లో పెద్దపల్లి ప్రాంత అభివృద్ధి నిధులు కేటాయిం చలేదంటూ శుక్రవారం బీజేపీ నాయకులు పెద్దపల్లి కమాన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు రాజ్‌గోపాల్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. నాయకులు సంపత్‌రావు, రాజం మహం త, శ్రీకాంత్, రాకేశ్, రమేశ్, సతీశ్, వినయ్, ఉమేశ్, వంశీ, శ్రీధర్, సోడాబాబు, రాజు పాల్గొన్నారు.

పేద విద్యార్థులను ప్రోత్సహిస్తాం



నగదు అందజేస్తున్న రిటైర్డ్ టీచర్ రాజేంద్రప్రసాద్

సుల్తానాబాద్: పదో తరగతిలో అత్యధిక జీపీఏ సాధించిన ప్రభుత్వ విద్యార్థులను ప్రోత్సహిస్తా మని రిటైర్డ్ ఉపాధ్యాయులు మాదరబోయిన రాజేంద్రప్రసాద్ అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో శుక్రవారం తన ప్రథమ పుత్రుడు మాదరబోయిన శశి జ్ఞాపకార్థం పదో తర గతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కొన్నేళ్లుగా నగదు ప్రోత్సాహకం అందిస్తున్నారు. గతేడాది పదో తరగతిలో 9.3 జీపీఏ సాధించిన విద్యార్థులు అంజన్న, సాయి, గణేశ్, హరిణి, అక్షిత, నవ్యకు ఒక్కొక్కరికి రూ.10వేల నగదు ప్రోత్సాహకం అందించారు. వారి కుటుంబ సభ్యు లు మాదరబోయిన సరోజినీదేవి, కుమారులు సునీల్, కిషోర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం ఎరువుల కర్మాగారం లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లోని సెంట్రల్ లేబర్ కమిషనర్‌కు శుక్రవారం పెద్దపెల్లి జిల్లా కాంట్రాక్టు కార్మిక సంఘం ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ ఫిర్యాదు చేశారు. కర్మాగారంలో కాం ట్రాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై లేబర్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులపై మొండిగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకుంటే మహాధర్నా చేస్తామని పేర్కొ న్నారు. ఆర్‌ఎఫ్‌సీఎల్ బ్రాంచ్ మేనేజర్ తిప్పని రామ్‌కీ, రూపేశ్, మధుకర్, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సేఫ్టీ జీఎంకు ఘన సన్మానం



సన్మానిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని: కార్పొరేట్ సేఫ్టీ జీఎం కె.గురువయ్య ఈనెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ మేరకు ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ శుక్ర వారం జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆయనను సన్మానించి జ్ఞాపిక బహూకరించారు. అధికారులు గుప్తా, బైద్య, దాసరి వెంకటేశ్వర్‌రావు, శివనారాయణ, బానోతు సైదులు, శ్రీనివాస్, ధన లక్ష్మిబాయి, చంద్రశేఖర్, ఆంజనేయప్రసాద్, ఆం జనేయులు, జితేందర్‌సింగ్, వీరారెడ్డి పాల్గొన్నారు.

ఓసీపీ–3లో సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గోదావరిఖని: ఆర్జీ–2ఏరియా ఓసీపీ–3లో నెల కొన్న సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు కొత్త సత్యనారాయణరెడ్డి కోరారు. ప్రాజెక్టు అధికారిని శుక్రవారం కలిసి విన తిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ అక్రమ్, బదావత్ శంకర్‌నాయక్, ఎట్టెం కృ ష్ణ, ఐరెడ్డి సంపత్‌రెడ్డి, ఆకుల రాజయ్య, శ్రీనివాస్, అనంతరాములు, రవీందర్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీకి.. బడ్జెట్‌కు పొంతన లేదు

గోదావరిఖని: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ప్రస్తుత బడ్జెట్‌కు పొంతన లేదని సీపీఐ(ఎంఎల్) డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె విశ్వనాథ్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

సంక్షిప్త వార్తలు

యువకుడిపై దాడి.. కేసు నమోదు

రామగిరి: మండలంలోని బేగంపేటకు చెందిన దాసరి శ్రీనివాస్ అనే యువకుడిపై గురువారం రాత్రి గ్రామంలో దాడి జరిగింది. ఎస్సై కె.సం దీప్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం బేగంపే టకు చెందిన సాయి గ్రామానికి చెందిన వాట్సాప్ గ్రూప్‌లో అభ్యంతకర పోస్టులు చేశాడు. శ్రీనివాస్ ఈవిషయంపై సాయిని అడగగా దుర్భాషలాడుతూ అక్కడే ఉన్న సురేందర్, దశరథంతో కలిసి శ్రీనివాస్‌పై దాడికి పాల్పడినట్టు ఎస్సై తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఖని ఆర్టీసీ డిపోలో వన మహోత్సవం

గోదావరిఖనిటౌన్: వన మహోత్సవం కార్యక్రమం లో భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కరీంన గర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినోద్‌కుమార్, రీజినల్ మేనేజర్ ఎస్.సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు(మెకానికల్) కె.సత్యనారాయణ, (ఆపరే షన్స్) ఎస్.భూపతిరెడ్డి, గోదావరిఖని డిపో మేనే జర్ ఎం.నాగభూషణం, యుగంధర్‌రెడ్డి, గీతాకృష్ణ, స్రవంతి పాల్గొన్నారు.

సుల్తానాబాద్ ఎంపీవోగా సమ్మిరెడ్డి

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ఎంపీవోగా సమ్మిరెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయ తీరాజ్ ఏఈగా సచిన్ విధుల్లో చేరారు.

కుట్టుశిక్షణ శిబిరాలు వినియోగించుకోవాలి

పాలకుర్తి: మక్కాన్‌సింగ్ సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న ఉచిత కుట్టుశిక్షణ శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసు కోవాలని ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్ కోరారు. పాలకుర్తి మండలంలోని గ్రామాల్లో శుక్ర వారం పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రైతులతో కలిసి పొలంలో నాట్లు వేసి కాసేపు ముచ్చటించారు. రుణమాఫీ కాని రైతులు ఆందోళన చెందొద్దని అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ అయ్యేలా ఎమ్మెల్యే కృషి చేస్తారన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

కమాన్‌పూర్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల తో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రతగా ఉండాలని కమాన్ పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి స్వాతి సూచించారు.

బదిలీ కార్యదర్శికి సన్మానం

కాల్వశ్రీరాంపూర్: కిష్టంపేట పంచాయతీ కార్యద ర్శిగా పనిచేసిన కుమారస్వామి ఇటీవల ఓదెల మం డలం పొత్కపల్లికి బదిలీ అయ్యారు. కిష్టంపేట గ్రామాభివృద్ధికి అందించిన సేవలు కొనియా డుతూ శుక్రవారం మాజీ సర్పంచు తిరుపతిరెడ్డి, గ్రామస్తులు కుమారస్వామిని సన్మానించారు.

మత్స్యకార్మికులను విస్మరించిన ప్రభుత్వం

మంథని: రాష్ట్ర బడ్జెట్‌లో మత్స్యశాఖకు నిధులు కేటాయించకపోవడం సరికాదని మత్స్యశాఖ జిల్లా డెరెక్టర్ పోతరవేన క్రాంతికుమార్ అన్నారు. ప్రభు త్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు చేపపిల్ల ల పంపిణీ ఊసే లేదని, గత ప్రభుత్వం మత్స్యశా ఖకు నిధులు కేటాయించి, కార్మికుల జీవనోపాధికి అనేక పథకాలు ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు.

ఆవులను రోడ్లపై వదిలిపెట్టొద్దు

మంథని: ఆవులను రోడ్డుపై వదిలిపెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, యజమానులు ఇంటి ఆవరణలోనే కట్టి వేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ కోరారు. ఆవుల యజమా నులకు పలుమార్లు సూచించినా పట్టించుకోవడం లేదని, ఈ నెల 30 వరకు ఆవుల యజమానులు ఆవులను తమ ఇంటి ఆవరణలో అందుబాటులో ఉంచుకోవాలని, లేనిక్రమంలో ఊరి బయటకు తర లిస్తామని పేర్కొన్నారు.

కార్యదర్శులకు సన్మానం

రామగిరి: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం నూతన పంచాయతీ కార్యదర్శులను, బదిలీపై వెళ్లిన కార్యదర్శులను ఎంపీడీవో శైల జారాణి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క సన్మానిం చారు. అలాగే సిబ్బంది పోశమల్లును సన్మానిం చారు. సూపరింటెండెంట్ ఉమేష్, సీనియర్ అసి స్టెంట్ షరీఫ్, ఈసీ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోండి

మంథని: మున్సిపల్ పరిధిలో అనధికారికంగా నిర్వ హిస్తున్న వాటర్ ప్లాంట్లపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసి నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేశ్ తెలిపారు.

పశువైద్యాధికారికి సన్మానం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని పెద్దరాతుపల్లిలో పశువైద్యాధికారిగా పనిచేసిన డాక్టర్ సునీత ఇటీ వల ఓదెల మండలం కొలనూర్‌కు బదిలీపై వెళ్లారు. కాగా డాక్టర్‌ను శుక్రవారం మాజీ సర్పంచు ఓరుగంటి కొమురయ్యగౌడ్, గ్రామస్తులు సన్మానిం చారు. పశువైద్యాధికారి డాక్టర్ సురేశ్‌గౌడ్, కార్యద ర్శి వెంకటేశ్, మాజీ వార్డు సభ్యులు మల్లేశ్, శ్రీకాం త్, గోపాల మిత్ర ఉద్యోగులు పాల్గొన్నారు.

బోధన ఉపకరణాల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్: మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం ఒక్కో పాఠశాలకు రూ.50వేలు విలువ చేసే బోధనోపకరణాల కిట్‌లు అందించి నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు. కాల్వశ్రీరాంపూర్, మొట్లపల్లి, ఆశన్నపల్లి, మంగపేట, పెగడపల్లి, వె న్నంపల్లి పాఠశాలల హెచ్‌ఎంలకు పంపిణీ చేశారు.

రాయల చంద్రశేఖర్ ఆశయాలు కొనసాగిద్దాం

జ్యోతినగర్: సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కం ట్రోల్ కమిషన్ చైర్మన్, కేంద్ర, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అమరుడు రాయల చంద్రశేఖర్ ఆశయా లను కొనసాగిద్దామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. ఎన్టీపీసీ రామగుండం ఆటోనగ ర్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. పెద్ద పల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేశ్, పార్టీ జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం, శంకర్, రమేశ్, లక్ష్మి, తేజేశ్వర్, చంద్రయ్య పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

గోదావరిఖని: అసెంబ్లీలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టి న సందర్భంగా శుక్రవారం స్థానిక ప్రధాన చౌరస్తా లో సీఎం, మంత్రులు, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరా భిషేకం చేశారు. మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ ఖాజా న జీముద్దీన్, జనరల్ సెక్రటరీ ముబీన్ పాల్గొన్నారు.

జ్యోతినగర్: రాష్ట్ర బడ్జెట్‌లో మైనారిటీ సంక్షేమ శాఖకు ప్రాధాన్యం ఇవ్వడం హర్షదాయకమని కాం గ్రెస్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా అన్నారు. శుక్రవారం మేడిపల్లి సెంటర్ ఏరియాలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. మాలిక్, రియాజ్, అబ్బాస్ బేగ్, రమేశ్, గౌస్, శ్రీనివాస్, రాజేశం, యూసుఫ్, మౌలానా పాల్గొన్నారు.

రామగుండం: పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద శుక్రవారం మైనార్టీ సెల్ ఆధ్వర్యంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చిత్రప టాలకు క్షీరాభిషేకం చేశారు.

కార్గిల్ అమరవీరులకు నివాళి



పెద్దపల్లిరూరల్: జెండా చౌరస్తాలో..



గోదావరిఖనిటౌన్: నివాళి అర్పిస్తున్న ఎన్‌సీసీ కేడెట్లు

పెద్దపల్లిరూరల్: కార్గిల్ పోరులో అమరులైన వీరు లకు శుక్రవారం పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ లో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

బీజేపీ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని జెండా కూడలిలో శుక్రవారం కార్గిల్ అమరులకు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

గోదావరిఖనిటౌన్: కార్గిల్ యుద్ధంలో వీర మరణం పొందిన అమరవీరులకు స్థానిక సెక్రెట్ హార్ట్ పాఠ శాల ఎన్‌సీసీ కేడెట్‌లు శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరులైన భారత జవాన్లకు పాఠశాలలో కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.

మాజీ సైనికులకు సన్మానం

సుల్తానాబాద్: లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కార్గిల్ విజయ్ దివస్ 25వ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలో స్వప్నకాల నీలో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనికులను సన్మానించారు.

కుక్కల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు



మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

కోల్‌సిటీ: రామగుండం నగరంలో కుక్కల బెడద నివారించడానికి త్వరలో వ్యాక్సిన్ వేసే కార్యక్రమా న్ని చేపడతామని నగరపాలక కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ తెలిపారు. నగరపాలక సంస్థ కార్యాల యంలో శుక్రవారం యానిమల్ బర్త్ కంట్రోల్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పెంపుడు కుక్కల యజమానులు తప్పనిసరిగా తమ కుక్కలకు యాంటీ రేబీస్ వ్యాక్సిన్ వేయించాలని కోరారు. వీధి కుక్కలకు నగరపాలక సంస్థ ద్వారా వ్యాక్సిన్ వేయించి, వాటి సంఖ్య పెరగకుండా స్టెరిలైజేషన్ కూడా చేయించనున్నట్లు పేర్కొన్నారు. యానిమల్ బర్త్ కంట్రోల్ ప్రోగ్రామ్‌లో భాగంగా, గతంలో మల్కాపూర్‌లో ఏర్పాటు చేసిన వీధికుక్కల శస్త్ర చికిత్స కేంద్రాన్ని పునరుద్ధరిస్తున్నట్లు తెలిపారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తా, తిలక్ నగర్, తదితర ప్రాంతాల్లో రోడ్లపై తిరుగుతున్న పశువుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామన్నారు. యజమాను లు వారంలోగా తమ పశువులను తోలుకెళ్లడానికి గ డువు ఇస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ సెక్రె టరీ రాజు, డిస్ట్రిక్ట్ వెటర్నరీ అండ్ యానిమల్ హ స్బెండరీ ఆఫీసర్ డాక్టర్ రామస్వామి, శానిటరీ ఇన్ స్పెక్టర్లు నాగభూషణం, సునీల్, హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, సునీల్ రాథోడ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్ హ్యాండ్స్ టు సర్వీస్ ఫౌండేషన్ ప్రతినిధు లు అరవింద్‌స్వామి, సునీల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ డ్రైడే పాటించాలి



కాల్వశ్రీరాంపూర్: పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

కాల్వశ్రీరాంపూర్: ప్రతి ఒక్కరూ డ్రైడే పాటిం చాలని మండల పరిషత్ ప్రత్యేకాధికారి రంగారెడ్డి కోరారు. మండలంలోని గంగారంలో శుక్రవారం పారిశుధ్య పనులను పరిశీలించారు. ఎంపీడీవో రామ్మోహనాచారి, ఎంపీవో గోవర్ధన్ పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ

జూలపల్లి: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తహ సీల్దార్, తేలుకుంట గ్రామ ప్రత్యేకాధికారి బషీరుద్దీ న్ ఆదేశించారు. మండలంలోని తేలుకుంటలో స్వచ్ఛ ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మురుగు కాల్వలు, నీటి గుంతలు, ఇంకుడు గుంతలను పరిశీలించారు. అనంతరం గ్రామసభ నిర్వహిం చారు. కార్యదర్శి ప్రసాద్, అంగన్‌వాడీ టీచర్లు కళావతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పరిశీలన

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని టీటీ ఎస్ అంతర్గాంలో స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో ఎం.ఎ.అలీం పర్యవేక్షించారు. కాగా ఇటీ వల బదిలీపై వచ్చిన కార్యదర్శుల పనితీరుపై ఆక స్మిక తనిఖీ చేపట్టారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలం పరిశీలన



మాట్లాడుతున్న ఏడీ కనుకయ్య

ధర్మారం: మండలంలోని కటికెనపల్లి గ్రామశివారు లో నిర్మించనున్న విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణ స్థలాన్ని శుక్రవారం ధర్మారం డివిజన్ ఏడీ కనుక య్యతో పాటు విద్యుత్ అధికారులు పరిశీలించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సబ్‌స్టేషన్ కోసం కేటాయించిన స్థలాన్ని అధికారులు పరిశీలిం చి రైతులతో మాట్లాడారు. కాగా కటికెనపల్లి గ్రామ శివారులో సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తయితే కటికెనప ల్లి, బంజేరుపల్లి, తండాబి గ్రామాల రైతులకు కరెం టు కోత సమస్య తీరుతుందని అధికారులు తెలిపారు. ధర్మారం విద్యుత్ ఏఈ ఖాసీం, సబ్ ఇం జనీర్లు అజ్మీర అనిల్, సతీశ్, గ్రామ మాజీ ఉపస ర్పంచు రామడుగు గంగారెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుపై నిలిచిన వరదనీరు



ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోటలో సింగిల్ విండో గోదాం వెనుకనున్న సీసీరోడ్డు పలు గృహాల వరకు ఉంది. తమ వ్యవసాయ భూముల కోసం రైతులు అటువైపుగా వెళ్తారు. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డుపై వర్షం నీరు నిలిచింది. రోడ్డుకి ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో రోడ్డుపై నీరు నిలిచి ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రాష్ట్రాన్ని విస్మరించిన కేంద్రం

పెద్దపల్లిరూరల్: కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బి.సురేశ్‌గౌడ్ ఆరోపించారు. పట్టణం లోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ప్రజలు, రైతు సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిందన్నారు. నాయకు లు జగదీశ్, శ్రీనివాస్, సునీల్‌గౌడ్, కొండి సతీశ్, సురేందర్, సంగీత్‌రెడ్డి ఉన్నారు.

నమో ఆషాఢ బోనం



జ్యోతినగర్: 'నమో ఆషాఢ బోనం..అమ్మా మహం కాళమ్మా' అంటూ విద్యార్థులు పోతరాజుల వేషధా రణ, నెత్తిన బోనాలతో సంబరాలు జరుపుకు న్నారు. ఎన్టీపీసీ రామగుండం కృష్ణానగర్‌లోని బచ్ పన్, అకాడమిక్ హైట్స్ స్కూల్ డైరెక్టర్లు శ్రీధర్, లావణ్య ఆధ్వర్యంలో శుక్రవారం బోనాల ఉత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ అయేషా, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య పాల్గొన్నారు.

జలపాతం వైపు ఎవరినీ అనుమతించొద్దు

పెద్దపల్లిరూరల్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పర్యాటకులను సబ్బితం గౌరీగుండాల జలపాతం వైపు వెళ్లనీయొద్దని బసం త్‌నగర్ ఎస్సై స్వామి సూచించారు. ప్రధాన రోడ్డు వద్ద ఫ్లెక్సీతోపాటు బారికేడ్లు ఏర్పాటు చేసి సిబ్బం దిని నియమించారు. పర్యాటకులు వస్తే అక్కడ ప్రమాదాలు జరిగే అవకాశాలున్నందున వెనక్కి పంపిస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు.

పెద్దపల్లి ఎంపీవోగా ఫయాజ్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి మండల పరిషత్ అధికారిగా ఫయాజ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఇక్కడ ఎంపీవోగా పనిచేసిన సుదర్శన్ పాలకుర్తి ఎంపీవోగా బదిలీ అయ్యారు. సుల్తానాబాద్ ఎంపీవోగా పనిచేసిన ఫయాజ్ పెద్దపల్లికి బదిలీపై వచ్చారు.